

Dr.G.Rajesh
CMD INB MEDIA GROUP


TRUTH | TRUST | IMPACT

# INB TIMES


VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 124 ఎడిటర్ : జి.రాజేష్ శుక్రవారం 31 జులై 2026 పేజీలు : 6 వెల రూ. 4.00


## పరామర్శ పేరుతో గొడ్డలి పార్టీ డ్రామాలు

- బలప్రదర్శన కోసమే జగన్ పర్యటన
- మహిళా ఎస్ఐపై అనుచిత ప్రవర్తన దారుణం
- జగన్ తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత



2లో

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

- భారీ వర్షాల నేపథ్యంలో ఆస్తినష్టం వాటిల్లకుండా తగు చర్యలు
- రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, మరో రెండు రోజుల - పాటు కురిసే అవకాశం
- జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులకు సి.ఎస్. ఆదేశం

మిగతా 2లో

హైదరాబాద్,ఐఎన్‌బిటైమ్స్‌రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏవిధమైన ప్రాణ, ఆస్తినష్టం వాటిల్లకుండా తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న



# ప్రమాదాల్ని కుట్రగా మార్చేస్తారా?

-మీ ఎమ్మెల్యేల సంగతేంటి ?
-మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి



అమరావతి, ఐఎన్‌బిటైమ్స్ ఉత్తరాంధ్రలో ఏళ్ల తరబడి రైతులను, ప్రజలను భయపెడుతున్న ఏనుగుల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. పార్వతీపురం మన్యం జిల్లాలో ఏర్పాటు చేసిన కుంకీ ఏనుగుల శిబిరాన్ని ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ-అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ బుధవారం ప్రారంభించారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు ప్రజల ప్రాణాలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ శిబిరం ఏర్పాటు ఉత్తరాంధ్రలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని ఆయన అభివర్ణించారు.సీతానగరం మండలం గుచ్చిమి గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని పవన్ కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, ప్రకృతి మనది కాదు, మనమే

మిగతా 2లో

# ఇప్పుడు గ్లోబల్ ఇన్వెస్టర్ల ఎంపిక ఆంధ్రప్రదేశ్

## టాటా రెన్యువబుల్ ఎనర్జీ శంకుస్థాపన సభలో మంత్రి నారా లోకేష్

- రాజధాని ఎక్కడో చెప్పకుండా పంపించేశారు
- ఆ కసితోనే రాష్ట్ర అభివృద్ధికి పూనుకున్నాం
- ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- ఆదోనిలో చిన్నారుల కోర్కె నెరవేర్చిన మంత్రి
- గత ప్రభుత్వ చర్యలతో పెట్టుబడిదారుల విశ్వాసం కోల్పోయింది
- త్వరలో ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు క్లీన్ ఎనర్జీ ఎగుమతులు




పత్తికొండ/కర్నూలు,ఐఎన్‌బిటైమ్స్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు గ్లోబల్ ఇన్వెస్టర్ల తొలి ఎంపిక అయ్యిందని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బ్రూక్‌ఫీల్డ్, బ్లాక్‌స్టోన్, బ్లాక్‌రాక్, ఈ క్యూ టీ, టీపీజీ వంటి గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్‌లు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని, టాటా పవర్, సుజ్లాన్, రెన్యూ, ప్రీమియర్ ఎనర్జీస్, ఎసిఎంఇ, వారీ వంటి ప్రముఖ భారతీయ కంపెనీలు ఇక్కడ విస్తరిస్తున్నాయని లోకేష్ వెల్లడించారు. పత్తికొండ సమీపంలోని హోసూరులో టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ (టీపీఆర్‌ఈఎల్) ఆధ్వర్యంలో రూ.5,350కోట్లతో అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఏర్పాటు చేయబోయే 800 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు గురువారం మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే, ఈ ఒక్క

మిగతా 2లో

## ఆపదలో ఉన్నవారికి సాయం చేయడంలోనే సంతృప్తి

- ఎన్టీఆర్ ట్రస్ట్‌తో 29 ఏళ్లుగా ప్రజాసేవ
- కుప్పం ప్రజల ప్రేమాభిమానాలే మా కుటుంబానికి బలం
- నారా భువనేశ్వరి



2లో

## పిల్లల ఆరోగ్యమే రాష్ట్ర భవిష్యత్తు



- పరీక్షల ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చిన్నారులకు ఉచిత వైద్యం
- తొలిసారిగా బీపీ, షుగర్, ఇతర పరీక్షలతో పాటు సెల్ ఫోన్ వినియోగంపై వివరాల సేకరణ
- 2.50 లక్షల మందికి ఉచిత కళ్లజోళ్లు

## పవన్‌తో మంత్రి నిమ్మల భేటీ

### ఎల్‌నినోపై ఇరు నేతల చర్చ

### ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలన్న పవన్

2లో










## ఉద్యోగులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం

- 100 రోజుల్లో రూ. 6,000 కోట్ల బకాయిల చెల్లింపులు
- తాజాగా మరో రూ. 2 వేల కోట్లు విడుదల చేసిన ఆర్థిక శాఖ
- ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు

మిగతా 2లో



## పరామర్శ పేరుతో గొడ్డలి పార్టీ డ్రామాలు

అమరావతి,జూలై30

:మాజీ మంత్రి సిదిరి అప్పలరాజుకు పరామర్శ పేరుతో గొడ్డలి పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఏపీ హోంమంత్రి అనిత మండిపడ్డారు. గురువారం రాజధాని అమరావతిలో ఆమె మాట్లాడుతూ.. పరామర్శ పేరుతో గొడ్డలి పార్టీ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. జైలు నిబంధనలు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌రెడ్డికి తెలుసునని పేర్కొన్నారు. కానీ కావాలనే ములాఖత్ సమయం పూర్తయ్యాక జైలు వద్దకు ఆయన వెళ్లారని ఆరోపించారు. శ్రీకాకుళంలో మహిళా ఎస్సైపై వైకాపా నేతల దాడిని మహిళా లోకం ఖండించాలని రాష్ట్ర హోంమంత్రి అనిత అన్నారు. విధుల్లో ఉన్న మహిళా ఎస్సైపై జుగుప్సాకరంగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల పట్ల గొడ్డలి పార్టీ నేతల తీరు మారాలన్నారు. వైకాపా నేత సీదిరి అప్పలరాజుతో ములాఖత్‌కు సమయానికి వెళ్లకుండా జగన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సీదిరి అప్పలరాజును కలవాలనుకుంటే ములాఖత్ సమయానికే జగన్ వెళ్లాలి. సమయానికి వెళ్లకుండా రాజకీయాలు చేస్తున్నారు. నిజానికి అప్పలరాజును కలవాలన్న ఆలోచన జగన్‌కు లేదు. ములాఖత్‌కు మధ్యాహ్నం 2-3 గంటల మధ్య అధికారులు సమయం ఇచ్చారు. సాయంత్రం 5 తర్వాత జగన్ వెళ్తే అర్థమేంటి? కేవలం బలప్రదర్శన ఆలోచనే ఆయనకు ఉంది. మహిళా ఎస్సై పట్ల సొంత పార్టీ నేతలు ప్రవర్తించిన తీరుకు జగన్ క్షమాపణ చెప్పాలని అనిత డిమాండ్ చేశారు. విశాఖపట్నం నుంచి శ్రీకాకుళానికి బల ప్రదర్శన చేసుకుంటూ వైసీపీ అధినేత వెళ్లారని వివరించారు.

## ఆపదలో ఉన్నవారికి సాయం చేయడంలోనే సంతృప్తి

కుప్పం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి సాయం చేయడంలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌లో 29 ఏళ్లుగా తన ప్రయాణం ప్రజాసేవకే అంకితమైందని తెలిపారు. కుప్పం ప్రజలు తమ కుటుంబంపై చూపిస్తున్న ప్రేమాభిమానాలే తమకు కొండంత బలమని చెప్పారు. కుప్పం నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఆమె పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, వినికిడి సమస్య ఉన్న పలువురికి మిషన్లు అందజేశారు.

## ఉద్యోగులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం

హైదరాబాద్,జూలై30 ఉద్యోగులకు ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసింది. గత 100 రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన రూ.6,000 కోట్ల బకాయిల చెల్లింపులను పూర్తి చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. గురువారం మరో రూ.2,000 కోట్లను విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ నిధులను విడుదల చేసినట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం మూడు విడతల్లో ఒక్కోసారి రూ.2,000 కోట్ల చొప్పున మొత్తం రూ.6,000 కోట్లను విడుదల చేసింది. దీంతో పెండింగ్‌లో ఉన్న విశ్రాంత ఉద్యోగుల కమ్యూటేషన్ బకాయిలను పూర్తిగా చెల్లించినట్లు అధికారులు తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న ఇతర బకాయిలను కూడా దశలవారీగా విడుదల చేస్తామని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంది. ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగులు, పెన్షనర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగ జేఏసీ నాయకులకు ఇచ్చిన హామీ మేరకు 100 రోజుల్లో రూ. 6,000 కోట్ల బకాయిలను విడుదల చేస్తామన్న మాటను తెలంగాణ ప్రభుత్వం నిలబెట్టుకుంది. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకుసాగుతూ తమ చిత్తశుద్ధిని మరోసారి చాటుకుంది. పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. విశ్రాంత ఉద్యోగులకు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కమ్యూటేషన్ బకాయిలన్నింటినీ ప్రభుత్వం ఈ నిధులతో పూర్తిగా చెల్లించింది. రాబోయే రోజుల్లో మిగిలిన ఇతర బకాయిలను కూడా ఇదే రీతిలో క్రమపద్ధతిలో క్లియర్ చేస్తామని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఆర్థిక ప్రతికూల పరిస్థితుల్లోనూ ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న సానుకూల ధోరణి అభినందనీయమని ఉద్యోగ జేఏసీ నేతలు కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వర్షాలపై మంత్రి కోమటి రెడ్డి ఆరా

హైదరాబాద్,జూలై30 తెలంగాణలో రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాల వల్ల ముందు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలు, ఆర్ అండ్ బీ డివిజన్ల వారీగా రోడ్లు, బ్రిడ్జిలు, లో కాజ్‌వేలు, కల్వర్టుల వివరాలపై ఆరా తీశారు. ముంపు ప్రాంతాల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కల్వర్టులు, లో కాజ్‌వేలు, కోతకు గురైన రోడ్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు అందరూ ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న రోడ్లు, బ్రిడ్జిల వద్ద తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్ శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ఫీల్డ్ రిపోర్ట్ తయారు చేయాలని, క్షేత్రస్థాయి ఇంజినీర్లతో మొబైల్ ఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని వెల్లడించారు. ఈఎన్సీ నుంచి ఏఈ వరకూ అందరు పూర్తి అలెర్ట్‌గా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## ఇప్పుడు గ్లోబల్ ఇన్వెస్టర్ల ఎంపిక ఆంధ్రప్రదేశ్



సంవత్సరంలోనే ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 400% పెరిగిందని, ఇది రాష్ట్ర విశ్వసనీయతను పునరుద్ధరించడం వల్లే సాధ్యమైందన్నారు.

**పెట్టుబడిదారుల్లో నమ్మకం పెంపొందించాం..**

రాష్ట్రంలో 2024 జూన్ లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు, పునరుత్పాదక ఇంధన రంగం పూర్తిగా అస్తవ్యస్తంగా ఉండేది. అంతకుముందు ఐదేళ్లలో కనీసం ఒక్క మెగావాట్ సామర్థ్యం గల ప్రధాన రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు కూడా ప్రారంభించలేదు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేశారు. పెట్టుబడిదారుల్లో విశ్వాసం దెబ్బతింది. ప్రపంచంలోని అనేక అతిపెద్ద ఇన్ఫ్రా, క్లైమెట్ ఫండ్స్ ఆంధ్రప్రదేశ్‌ను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చాయి. ఒకసారి దెబ్బతిన్న విశ్వాసాన్ని పునరుద్ధరించడం రాత్రికి రాత్రే సాధ్యంకాదు. పెట్టుబడిదారుల్లో మళ్లీ నమ్మకాన్ని పెంపొందిస్తూ వచ్చాం.

**ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో తొలిఅడుగు..**

ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ – 2024ను ప్రవేశపెట్టి విస్తృతమైన విజన్‌తో 160 గిగావాట్ల క్లీన్ ఎనర్జీ సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. సోలార్ మాడ్యూల్స్, సెల్స్ నుండి బ్యాటరీలు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, ట్రాన్స్ మిషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, పోర్ట్స్, స్టోరేజీ సిస్టమ్స్ ప్రపంచ స్థాయి తయారీ వరకు – మొత్తం క్లీన్ ఎనర్జీ సప్లయ్ చైన్ ను ఆంధ్రప్రదేశ్ లో నిర్మించాలని అనుకున్నాం. ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఇంధనాన్ని వినియోగించుకోవడమే కాకుండా, క్లీన్ ఎనర్జీ టెక్నాలజీలకు గ్లోబల్ ప్రొడ్యూసర్ గా మారాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం.

**టాటా రెన్యువబుల్ ప్రాజెక్ట్.. మా విజన్ కు నిదర్శనం..**

టాటా రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ ?5,750 కోట్ల పెట్టుబడితో పత్తికొండలో 400 మెగావాట్ల సౌర విద్యుత్‌ను, అనంతపురం జిల్లా కనేకల్లులో 400 మెగావాట్ల పవన విద్యుత్‌తో కలిపి, 800 మెగావాట్ల హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టుగా అవతరించబోతోంది. ఈ ఒక్క ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలో దాదాపు 4,000 ఉద్యోగాలను కల్పిస్తుంది. 3,400 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో గల ఈ ప్రాజెక్టు ద్వారా 1,100 పైగా రైతు కుటుంబాలకు దాదాపు మూడు దశాబ్దాల పాటు స్థిరమైన కౌలు ఆదాయాన్ని అందిస్తుంది.

మా ప్రభుత్వ విధానం కూడా సరళం, వేగం, స్థిరత్వం లో వేగం భాగం అయ్యింది. శంకుస్థాపన నుండి ప్రారంభోత్సవం వరకు ప్రభుత్వం మద్దతుగా నిలబడుతుందనే విశ్వాసం మేము పెట్టుబడిదారులకు కల్పిస్తున్నాం.

## పవన్‌తో మంత్రి నిమ్మల భేటీ



అమరావతి,జూలై30 రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం భేటీ అయ్యారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై చర్చించారు. సూపర్ ఎల్‌నినో, తద్వారా రాష్ట్రంలో నెలకొన్న సాగు నీటి సంక్షోభంపై రైతుల్లో అవగాహన కల్పించాలని పవన్ సూచించారు. రైతులతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహించి పరిస్థితులను వివరించాలన్నారు. సంక్షోభ నివారణకు ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణపై దృష్టి సారించాలని అన్నారు. ఏలేరు ప్రాజెక్టు నుంచి 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినందుకు నిమ్మలకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

నీటి విడుదలతో పిఠాపురం, పెద్దాపురం, జగ్గంపేట రైతులకు సాగునీటి సమస్యకు ఊరట లభించిందని పవన్ అన్నారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంపై గ్రామస్థాయిలో ప్రచారం చేపట్టాలని సూచించారు. ప్రతి రైతు పీఎం ఫసల్ బీమా యోజనలో చేరేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం ప్రతి నీటి బొట్టు విలువైనదే అని... నీటి వృథాను అరికట్టాలని చెప్పారు. కాలువల్లో పూడిక తొలగింపు, నీటి గట్టుల లీకేజీల నివారణపై దృష్టి సారించాలన్నారు. కాకినాడ జిల్లా, పిఠాపురంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినోపై రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా భుజం శస్త్రచికిత్స చేయించుకున్న పవన్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు పరామర్శించారు. త్వరగా కోలుకుని ప్రజాసేవలో మరింత చురుగ్గా పాల్గొనాలని నిమ్మల ఆకాంక్షించారు.

# పిల్లల ఆరోగ్యమే రాష్ట్ర భవిష్యత్తు

రంపచోడవరం, భీమోదయం: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పిల్లల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. పిల్లల ఆరోగ్యమే వారి చదువుకు, కుటుంబాల ఆనందానికి, రాష్ట్ర భవిష్యత్తుకు పునాది. ఏ చిన్నారి కూడా ఆరోగ్య సమస్య కారణంగా చదువుకు, ఎదుగుదలకు దూరం కాకూడదు. పరీక్షల్లో సమస్య గుర్తించిన ప్రతి చిన్నారికి పూర్తిస్థాయి వైద్యం అందే వరకు ఆరోగ్య శాఖ బాధ్యత తీసుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. పోలవరం జిల్లా రంపచోడవరంలోని ముసురుమిల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి ఆరోగ్య పరీక్షల ప్రారంభ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గురువారం ప్రారంభించారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించి విద్యార్థులతో వారి ఆరోగ్య పరిస్థితుల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాల నుంచి పాఠశాలల వరకు ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉండాలన్న దే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించగలరని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోగలరని పేర్కొన్నారు. అందుకే పిల్లలకు అనారోగ్యం వచ్చిన తర్వాత వైద్యం చేయడం మాత్రమే కాకుండా, సమస్యలను ముందుగానే గుర్తించి నివారించే విధానానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే ఈ కార్యక్రమాన్ని గిరిజన పిల్లలు అధికంగా ఉన్న రంపచోడవరం ప్రాంతం నుంచి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య సేవలే ప్రజలకు ప్రధాన ఆధారమని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న వైద్యుల ఖాళీలను భర్తీ చేసే దిశగా కేవలం మూడు నెలల్లో 12 మంది వైద్యులను కేటాయించడం వల్ల పీహెచ్‌సీలలో వైద్య సేవలు మెరుగుపడ్డాయని చెప్పారు. నిర్మాణంలో ఉన్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ ఏడాది రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం-2.0 కింద 62,65,410 మంది చిన్నారులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించను న్నట్లు మంత్రి తెలిపారు. వీరిలో అంగన్‌వాడీ కేంద్రాల్లోని ఆరేళ్లలోపు చిన్నారులు 20,95,129 మంది, ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ పాఠశాలల్లో చదువుతున్న ఆరు నుంచి 18 ఏళ్ల వయసు వారు 41,70,281 మంది ఉన్నారని వివరించారు.

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి



వర్షాలు, మరో రెండు రోజుల పాటు కురిసే అవకాశం ఉన్నందున చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్. పి లతో సి.ఎస్ సంజయ్ జాజు గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీజీపీ సి.వీ ఆనంద్, అడిషనల్ డీజీ భగవత్, డిజాస్టర్ మేనేజ్ మెంట్ కార్యదర్శి హరిచందన, నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, గురువారం రాత్రి కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలుపుతున్నందున జిల్లాల్లో పోలీసు వివిధ శాఖలతో సమన్వయంతో తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితుల ను ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. ప్రధానంగా, ఆయా జిల్లాలో వాటర్ ఫాల్స్, ప్రమాదకర ప్రదేశాలు ఉన్న పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గోదావరి నదీ పరీవాహక ప్రాంతాల కలెక్టర్లు పరిస్థితులను ఎప్పటి కప్పుడు సమీక్షిస్తుండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. ఇప్పటికే, ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్ .ఎఫ్ బృందాలను అందుబా టులో ఉంచామని, అవసరమైనప్పుడు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. కాగా, ఎల్.నినో ప్రభావం వల్ల సెప్టెంబర్ లోనూ వర్షపాతం తక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ పేర్కొన్నందున వరి కాకుండా ప్రత్యామ్నాయ పంటలను వేసేలా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రధానంగా, కూరగాయలు కూడా కొనుగోలు చేయించడం జరుగుతుందని సి.ఎస్ అన్నారు.

## ప్రమాదాల్ని కుట్రగా మార్చేస్తారా?

పకృతిలో భాగం. కాబట్టి దానితో సామరస్యంగా జీవించాలి. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణశ్రీకాకుళం, భీమోదయం: శ్రీకాకుళం జిల్లాలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మ ఓ గొర్రెల కాపరిని యాక్సిడెంట్ చేసిన కేసును కుట్రగా మార్చి ప్రభుత్వం కక్షసాధింపులకు దిగుతోందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మండిపడ్డారు. గురువారం జిల్లాలోని అంపోలు జైల్లో సీదిరి అప్పలరాజును పరామర్శించేందుకు వచ్చిన జగన్ తన టూర్ ఆలస్యం కారణంగా ములాఖత్ లో కలవలేకపోయారు. అనంతరం అప్పలరాజు కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన జగన్.. ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. నడి రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదాన్ని కుట్రగా మార్చి వైసీపీ మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుతో పాటు ఆయన కుమారుడిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయడాన్ని జగన్ తప్పుబట్టారు. యాక్సిడెంట్ లో కుట్రకోణం ఎక్కడ ఉందని జగన్ ప్రశ్నించారు. దారిన పోయే గొర్రెల కాపరితో సీదిరి అప్పలరాజు కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. ప్రమాదవశాత్తూ జరిగిన ఘటనను పట్టుకుని అప్పలరాజు కుమారుడి కెరీర్ నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని జగన్ ఆరోపించారు. వైసీపీకి చెందిన బీసీ నాయకుడిపై కుట్రలకు తెరలేపడం ధర్మమేనా అని జగన్ ప్రశ్నించారు.

అప్పలరాజు తన సొంత కష్టంపై చదువుకుని డాక్టర్ అయిన వ్యక్తి అని, లోకేష్ లా డొనేషన్ కట్టి సీటు తెచ్చుకోలేదని జగన్ ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తిపై కక్ష గట్టి, తప్పుడు కేసులో అరెస్టు చేసి జైలుకు పంపారన్నారు.

గొర్రెలకాపరిని ుమారుడు 108కి ఫోన్ చేశాడని, సీపీఆర్ కూడా చేశారని జగన్ గుర్తుచేశారు.

# అమరావతి ఛాంపియన్ టోర్నమెంట్స్‌లో APRJC నాగార్జునసాగర్ ఘన విజయం

## 31 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక - కళాశాలకు గర్వకారణం



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి జూలై 30: మాచర్ల నియోజకవర్గ పరిధిలో జరిగిన అమరావతి ఛాంపియన్ టోర్నమెంట్స్‌లో ఏపీఆర్ జూనియర్ కళాశాల, నాగార్జునసాగర్ విద్యార్థులు తమ ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షించారు. అండర్–17 మరియు అండర్–23 విభాగాల్లో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, ఖో–ఖో, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, వెయిట్ లిఫ్టింగ్, చెస్, యోగా తదితర క్రీడల్లో కళాశాలకు చెందిన మొత్తం 31 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించి కళాశాల పేరును మరింత ఇనుమడింపజేశారు.

అభినందన సమావేశం ఈ సందర్భంగా గురువారం కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ డా. ఎం. హేమాంబర రెడ్డి గారి అధ్యక్షతన అభినందన సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, శారీరక విద్యా ఉపాధ్యాయులు, ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో కూడా అదే ఉత్సాహంతో పాల్గొని కళాశాలకు, మాచర్ల నియోజకవర్గానికి, పల్నాడు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ విద్యార్థులకు సూచించారు. క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల కృషి ఫలితమే

విద్యార్థుల ఈ విజయానికి కళాశాలలో క్రీడలకు ఇస్తున్న ప్రత్యేక ప్రాధాన్యత, శారీరక విద్యా ఉపాధ్యాయుల నిరంతర శిక్షణ, అధ్యాపకుల ప్రోత్సాహం మరియు తల్లిదండ్రుల సహకారమే కారణమని ప్రిన్సిపాల్ డా. హేమాంబర రెడ్డి పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను అధ్యాపకులు శాలువాలతో సత్కరించి అభినందించారు. జిల్లా స్థాయిలో విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థుల పూర్తి జాబితా

వాలీబాల్ – 6 మంది: బి. అఖిల్, బి. ఈశ్వర్ నాయక్, విష్ణువర్ధన్, టి. రామ్ దీప్, ఎ. వేణు, ఎ. అజయ్ కుమార్.కబడ్డీ – 9 మంది:

వై. దేవేంద్ర, ఎన్. శ్రీనివాస్, కె. హర్ష, డి. సాగర్ సంతోష్, ఎ. జగదీష్, ఎం. గోవర్ధన్, బి. అనిల్ తేజ, కె. వెంకట రాజేష్, జి. జ్ఞానేంద్ర కుమార్.

అథ్లెటిక్స్ – 7 మంది:

సి.హెచ్. నిఖిల్ విమల్, ఎస్.కె. అబుబకర్ సిద్దిక్, డి. మూర్తిజావో, బిగు ప్రసవేద, ఎ. షాలెం రాజు, కె. సాల్మన్ రాజ్, బి. మల్లికార్జున నాయుడు.

ఖో–ఖో – 2 మంది:

ఎం. తేజ్‌దీప్ కుమార్, కె. శివ ప్రసాద్ నాయక్.

బ్యాడ్మింటన్ – 1: ఎస్. రామ కార్తికేయ.

వెయిట్ లిఫ్టింగ్ – 3 మంది:

నిర్మల సాత్విక్, పి. మోసెస్ పాల్, డి. రాహుల్ గాంధీ.

చెస్ – 1: సంతోష్.యోగా – 1:

సుభాష్.భవిష్యత్తు లక్ష్యం రాష్ట్ర స్థాయి ఈ విజయంతో ాా=జీజ నాగార్జునసాగర్ విద్యార్థులు క్రీడా రంగంలో మరోసారి తమ సత్తా చాటారు. జిల్లా స్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చి తదుపరి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించాలని కళాశాల యాజమాన్యం ఆకాంక్షించింది. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని, ఇది వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రిన్సిపాల్ అన్నారు.

# న్యూటన్స్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్‌లో క్యాంపస్ డ్రైవ్.. 34 మందికి ఉద్యోగాలు

**హైదరాబాద్‌కు చెందిన క్యూ స్పైడర్స్ సంస్థ నిర్వహించిన నియామక ప్రక్రియలో విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు -- రూ.5.5 లక్షల వార్షిక వేతనంతో ఎంపిక**



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి జూలై 30:
మాచర్ల పట్టణ సమీపంలోని న్యూటన్స్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్‌లో గురువారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో కళాశాలకు చెందిన 34 మంది విద్యార్థులు ప్రతిష్ఠాత్మక ఉద్యోగాలకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌కు చెందిన క్యూ స్పైడర్స్ (ూజూఅఎవతీం) సంస్థ ఈ నియామక ప్రక్రియను నిర్వహించింది. ఎంపికైన అభ్యర్థులకు సంవత్సరానికి రూ. 5.5 లక్షల వేతన ప్యాకేజీ లభించనుంది.

ఈ క్యాంపస్ డ్రైవ్‌ను సంస్థ హెచ్‌ఆర్ మేనేజర్లు కీర్తి, చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఇంటర్వ్యూ ప్రతిభను పలు దశల్లో పరీక్షించి తుది ఎంపిక చేపట్టారు.

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ జున్నా చక్రధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎన్. నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ బి. నరసింహారావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వై. రాజారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఖాసీం, వివిధ విభాగాల హెచ్‌వోడీలు, అధ్యాపకులు మరియు కళాశాల సిబ్బంది అభినందించారు.

విద్యార్థులు విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేలా నాణ్యమైన శిక్షణ అందిస్తున్న ఫలితమే ఈ విజయమని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

# అంబటి రాంబాబు ఇంటిపై దాడిని ఖండించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి జూలై 30 :
మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసం, కార్యాలయంపై జరిగిన దాడిని పల్నాడు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ దాడికి ప్రోత్సహించిన గుంటూరు ఎంపీ, ఎమ్మెల్యే మరియు ఆమె భర్తను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అంబటి రాంబాబు పై జరిగిన దాడి రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనకు నిదర్శనమని అన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడమేనని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని ఆరోపించారు. వై.యస్.ఆర్.సీ.పీ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్నాయని తెలిపారు. అంబటి రాంబాబు వంటి ప్రజాదరణ కలిగిన నాయకుడి ఇంటిపై దాడి జరగడం వెనుక ప్రభుత్వ నిర్లక్ష్యం, పోలీస్ వ్యవస్థ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. ఈ దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించకపోతే ప్రజల్లో మరింత ఆగ్రహం వ్యక్తమవుతుందని హెచ్చరించారు.

## సోషల్ మీడియాలో ప్రధాని రాజీనామా లేఖ

**- ఫేక్ లేఖగా గుర్తించిన కేంద్ర సంస్థ పిఐబి**
**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన**

న్యూఢిల్లీ,జూలై30(ఆర్ఎన్ఎ): ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేసినట్లు ఆయన సంతకంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న లేఖ పూర్తిగా ఫేక్ అని కేంద్ర ప్రభుత్వ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం నిర్ధారించింది. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి అలాంటి లేఖ ఏదీ విడుదల కాలేదని, మోదీ కూడా దానిపై సంతకం చేయలేదని స్పష్టం చేసింది. నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ ఫేక్ లెటర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అధికారిక వర్గాల నుంచి నిర్ధారణ చేసుకోకుండా ఇలాంటి సందేశాలను నమ్మకూడదని, ఫార్వర్డ్ చేయకూడదని 'ఎక్స్' వేదికగా పీఐబీ సూచించింది. 'ప్రధాని సంతకంతో ప్రచారంలో ఉన్న లేఖ పూర్తిగా ఫేక్. తప్పుడు పత్రాలు, నకిలీ మెసేజ్ల ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించడం, తప్పుగా ప్రచారం చేయడం, కొన్ని సందర్భాల్లో ఆర్థిక మోసాలకు పాల్పడటం జరుగుతుంది' అని తెలిపింది. వైరల్ పోస్టులను ఆధారంగా చేసుకుని వ్యక్తిగత, ఆర్థిక వివరాలను షేర్ చేసుకోవద్దని, పెట్టుబడుల వంటి నిర్ణయాలు తీసుకోవద్దని పౌరులకు సూచించింది పీఐబీ. అనుమానాస్పద పోస్టులు, నకిలీ పత్రాలు కనిపిస్తే పీఐబీ ఫ్యాక్ట్ చెక్ బృందానికి వాట్సాప్ లేదా ఈ–మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరింది. కృత్రిమ మేధ ఆధారిత నకిలీ కంటెంట్, ఫోర్జరీ పత్రాలు పెరుగుతున్న నేపథ్యంలో ఏ సమాచారాన్నైనా అధికారిక వర్గాలు ధ్రువీకరించాకే నమ్మాలని అధికారులు సూచిస్తున్నారు.

# యోగా వేదిక ఏర్పాటు చేయండి..

**జి డబ్ల్యు ఎం సి కమిషనర్ కు వాకర్ల విజ్ఞప్తి**



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ జూలై 30:
వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ వెంకన్న వడ్డేపల్లి ట్యాంక్ బండ్ వాకింగ్ ట్రాక్ ను సందర్శించి అక్కడి సమస్యలను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ట్రాక్ నిర్వహణ,యోగ షెడ్ ఏర్పాటు, అవసరమైన ఇతర సౌకర్యాలపై వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనకు వివరించారు. ట్రాక్ అభివృద్ధికి అవసరమైన పనులను పది రోజుల్లో ప్రారంభించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. కమిషనర్ స్పందన పై వాకర్స్ మరియు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉప్పొంగుతున్న బొగత జలపాతం..


**తాత్కాలికంగా సందర్శన బంద్!**



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ జూలై 30:
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాజేడు మండలంలోని బోగత జలపాతానికి ఎగువ ప్రాంతాల నుంచి భారీ వరద నీరు చేరుతుంది. పర్యాటకుల భద్రత దృష్ట్యా ఈరోజు కూడా బోగత జలపాతం సందర్శనను తాత్కాలికంగా నిలిపివేశామని అడవి శాఖ అధికారులు తెలిపారు. పరిస్థితి సాధారణ స్థితి వచ్చేవరకు పర్యాటకులు సందర్శనకు రావద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# బాల్య వివాహాల నివారణ అందరి బాధ్యత

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి గీతాంబ**





ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ జూలై 30: వరంగల్ డి ఎల్ ఎస్ ఏ ఆధ్వర్యంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బి.నిర్మలా గీతాంబ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాలల హక్కులు, సైబర్ భద్రత,పొక్సో చట్టం,బాల్య వివాహాల నివారణ, మాదక ద్రవ్యాల నియంత్రణ, మానసిక ఆరోగ్యం, రహదారి భద్రత అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉపేందర్ తో పాటు 149 పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జనగామ లో దొంగల బీభత్సం



ఐ ఎన్ బి టైమ్స్ జనగామ జూలై 30:జనగామ హౌసింగ్ బోర్డ్ కాలనీలో దొంగలు 2 ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. తాళం వేసి ఉన్న ప్రేమ్ సాగర్, మోహన్ ఇల్లను లక్ష్యంగా చేసుకున్నారు. ప్రేమ్ సాగర్ ఇంట్లో నాలుగు తులాల బంగారం, 8 తులాల వెండి,14 వేల రూపాయలు నగదు,మోహన్ ఇంట్లో తులం బంగారం, ఏడు తులాల వెండి రూపాయిలు రెండు లక్షల నగదు అపహరించారు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి క్లూస్ టీమ్ తో దర్యాప్తు చేపట్టారు. వరుస చోరీలతో కాలనీవాసుల్లో ఆందోళన నెలకొంది.

## వరంగల్ DMHO గా డాక్టర్ రాజారెడ్డి నియామకం



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ జూలై 30: వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డిఎంహెచ్వో గా డాక్టర్ రాజారెడ్డికి ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన గ్రేటర్ జిడబ్ల్యూఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ రాజారెడ్డి శుక్రవారం డిఎంహెచ్వో గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇప్పటివరకు డిఎంహెచ్వో గా కొనసాగిన డాక్టర్ సాంబశివరావును ప్రజా ఆరోగ్య శాఖకు రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.




# విశ్వంభరతో పోటీ పడనున్న జైలర్-2

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకోవడానికి ఆయన అభిమానులు ఇప్పటినుంచే ఇప్పటి నుంచే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అయితే ఆగష్టు 22న రానున్న మెగాస్టార్ బర్త్ డే కానుకగా ఆయన నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సోషియో-ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' నుంచి అదిరిపోయే అప్‌డేట్ రాబోతున్నట్లు తెలుస్తుంది. దర్శకుడు మల్లిడి వశిష్ట తెరకెక్కిస్తున్న ఈ భారీ బ్జడెట్ చిత్రం, విజువల్ ఎఫెక్ట్స్ పనుల కారణంగా ఇంతకాలం ఆలస్యం అయినప్పటికీ, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను శరవేగంగా ముగింపు దశకు తీసుకువచ్చింది. యూవీ క్రియేషన్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో అందాల తార త్రిష నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి అద్భుతమైన బాణీలు, నేపథ్య సంగీతాన్ని అందిస్తున్నారు. కాగా, ఈ సోషియో-ఫాంటసీ

అడ్వెంచర్‌ను దసరా పండుగకు టా÷-గ్గ÷ట్ చేస్తూ అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన ఆగస్టు 22న చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా చిత్రబృందం ప్రకటించబోతున్నట్లు సమాచారం. అయితే చిరంజీవి దసరా పండుగకు రాబోతుండటం అంతకంటే ఒక్కరోజు ముందుగానే రజనీకాంత్ జైలర్ 2 ప్రేక్షకులు రాబోతుండడంతో ఈ రెండు సినిమాలకు బాక్సాఫీస్ వద్ద బిగ్ క్లాష్ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ భారీ పోటీతో టాలీవుడ్ వర్సెస్ కోలీవుడ్ బాక్సాఫీస్ వార్ తారాస్థాయికి చేరడం ఖాయమని ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు.




# మరో లవ్ గ్రాక్ మూవీ శ్రీనివాస మంగాపురం

ఆకట్టుకున్న జయకృష్ణ, రాషా తండానీ నటన

ఘట్టమనేని కుటుంబం నుంచి యువ హీరోగా పరిచయమవుతున్న జయకృష్ణ, ప్రముఖ నటి రవీనా టండన్ కూతురు రాషా తడాని జంటగా నటించిన తాజా చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. 'ఆర్ఎక్స్ 100', మంగళవారం వంటి సంచలన చిత్రాల తర్వాత దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఈ చిత్రంపై మొదటి నుంచి భారీ అంచనాలున్నాయి. మోహన్ బాబు, శ్యామ్, బ్రహ్మాజీ వంటి హేమాహేమీలు ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తిరుపతి నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. నగరంలో అడుగుపెట్టిన యువకుడు శ్రీను (జయకృష్ణ) .. అక్కడి పవర్ ఫుల్ వ్యక్తి పెద్దిరెడ్డి (శ్యామ్) గారాల కూతురు మంగ (రాషా తడాని)ని మొదటి చూపులోనే ఇష్టపడతాడు. ఆమెకు చేరువయ్యే ప్రయత్నంలో ఉండగా, మంగ జీవితానికి సంబంధించి ఒక షాకింగ్ నిజం తెరపైకి వస్తుంది. అసలు ఆ రహస్యాన్ని పెద్దిరెడ్డి ఎందుకు దాచాడు? శ్రీను నేపథ్యం ఏమిటి? మంగతో అతనికి ఉన్న పాత సంబంధం ఏంటి? బళ్లారి ప్రాంతానికి చెందిన వెంకటప్పయ్య (మోహన్ బాబు), లక్ష్మీపతి (అజయ్)ల మధ్య జరిగిన వివాదాలు ఈ కథను ఎలాంటి మలుపులు తిప్పాయి? చివరికి శ్రీను తన ప్రేమను ఎలా గెలుచుకున్నాడు అనేదే ఈ చిత్ర అసలు కథ. దర్శకుడు అజయ్ భూపతి కూడా 'శ్రీనివాస మంగాపురం' కోసం ఇదే రొటీన్ మాస్ కమర్షియల్ బాటపట్టారు. స్టోరీ పరంగా పెద్దగా కొత్తదనం లేకపోయినా. పాటలతో ప్రథమార్థం సాగిపోతుంది.

# సూర్య 47 దీపావళి బరికోసం సిద్ధం




తమిళ స్టార్ హీరో సూర్యకు ఇప్పటికే వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. రీసెంట్ గా జితు మాధవన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'సూర్య47' షూటింగ్‌ను పూర్తి చేశారు. చిత్రబృందం విడుదల చేసిన బీహైండ్ ది సీన్స్ వీడియోతో షూటింగ్ ముగిసిన విషయాన్ని అధికారికంగా వెల్లడించగా, ఇప్పుడు ఈ సినిమా విడుదల తేదీపై ఆసక్తికర చర్చ మొదలైంది. అందుతున్న సమాచారం ప్రకారం, 'సూర్య47'ను ఈ దీపావళి సందర్భంగా థియేటర్లలో విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ వార్త నిజమైతే సూర్యకు ఇది వరుసగా మూడో థియేట్రికల్ విడుదలగా నిలవనుంది. ఇప్పటికే 'కరుప్పు'తో ప్రేక్షకులను పలకరించిన ఆయన, ఆగస్టు 14న వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆ సినిమా విడుదలైన కొద్ది నెలలకే 'సూర్య47' కూడా థియేటర్లలోకి వస్తే, ఒకే ఏడాదిలో వరుసగా మూడు సినిమాలతో అభిమానులను అలరించిన హీరోగా సూర్య నిలుస్తారు. అయితే దీపావళి బరిలో వెట్రిమారన్ దర్శకత్వంలో సిలంబరసన్ టి.ఆర్ నటిస్తున్న 'అరసన్' కూడా విడుదలకు సిద్ధమవుతుండటంతో బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోటీ నెలకొనే అవకాశం కనిపిస్తోంది.

----------


# లెనిన్ సరికొత్త రికార్డులు



టాలీవుడ్ యువ సామ్రాట్ అఖిల్ అక్కినేని కెరీర్‌లో ఓ సరికొత్త చరిత్రాత్మక అధ్యాయం మొదలైంది. ఆయన నటించిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ లెనిన్ చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టిస్తూ, ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్ల మైలురాయిని విజయవంతంగా అధిగమించింది. దీంతో అఖిల్ కెరీర్‌లో తొలి బ్లాక్ బస్టర్‌ను నమోదు చేయడంతో పాటు తొలి రూ.100 కోట్ల సినిమాగా రికార్డుల కెక్కింది. జూలై 10న భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా, తొలి ఆట నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించింది. దర్శకుడు మురళి కిషోర్ అబ్బూరు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ముఖ్యంగా సినిమాలో అఖిల్ కొత్త మేకోవర్, పవర్ ప్యాక్డ్ మాస్ యాక్షన్ సీక్వెన్స్‌లు, హై-ఓల్టేజ్ ఎమోషనల్ సన్నివేశాలు థియేటర్లలో ప్రేక్షకులను కట్టిపడేశాయి. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా అత్యున్నత నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని నిర్మించాయి. నిర్మాత నాగవంశీ, నాగార్జున అనుసరించిన పబ్లిసిటీ వ్యూహాలు సినిమా విజయంలో కీలక పాత్ర పోషించాయి. ఇక తమ అభిమాన హీరో అఖిల్ ఖాతాలో తొలి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ పడటంతో అక్కినేని అభిమానులు సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు

# రామాయణ ట్రైలర్ విడుదల

ఎన్నిసార్లు విన్నా.. ఎంతమంది చెప్పినా.. ఎన్ని యుగాలు మారినా అజరామరం రామ చరితం.. 'రామాయణం' నిత్యనూతనం. ఇప్పటికే ఎన్నోసార్లు దృశ్యరూపం దాల్చిన ఈ మహాకావ్యం ఇప్పుడు మరోసారి నేటితరం ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.దర్శకుడు నితీశ్ తివారీ మలిచిన 'రామాయణ' ట్రైలర్ బ్రహ్మ ముహూర్తంలో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అత్యున్నత నిర్మాణ విలువలు, అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్, అబ్బురపరిచేలా ఉన్న హాలీవుడ్ స్థాయి గ్రాఫిక్స్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. సీతారాముల కల్యాణం, వనవాసం, రామరావణుడి యుద్ధం.. ఇలా ప్రతి ఫ్రేమ్ ఆ అద్భుత గాథను కళ్లకు కడుతోంది. దేవలోకం.. భూలోకం.. పాతాళలోకం.. ముల్లోకాల్లో ఇక ఒక్కటే సామ్రాజ్యం.. రావణ రాజ్యం' అంటూ యశ్ పాత్రను పరిచయం చేస్తూ ట్రైలర్ ప్రారంభమైంది. యశ్ స్క్రీన్‌పై కనిపించిన ప్రతిసారీ తన గాంభీర్యం ప్రేక్షకులను మైమరిపించింది. 'చీకట్లను పారదోలేందుకు ప్రతి యుగంలోనూ ఆ శ్రీమహావిష్ణువు అవతారమెత్తుతాడు' అంటూ రాముడి పాత్రను తీర్చిదిద్దిన విధానం ఆకట్టుకుంది. ప్రశాంతత, ధర్మనిష్ఠను ప్రతిబింబించే రాముడిగా రణ్‌బీర్ కపూర్ ఆకట్టుకున్నారు. మొత్తం నాలుగు నిమిషాల ఈ ట్రైలర్ సినీ ప్రేక్షకులను త్రేతాయుగానికి తీసుకెళ్లింది. ట్రైలర్‌లో ఎక్కువ చర్చిస్తున్న పాత్రల్లో ఒకటి సీతాదేవి. సాధారణంగా మృదుస్వభావిగా చూపించే సీతమ్మను ఇందులో ఖడ్గం పట్టిన యోధురాలిగా చూపించారు. లక్ష్మణ రేఖ సందర్భంలో కూడా ఆమె చేతిలో ఖడ్గం కనిపించడంతో ఇందులో ఆమె పాత్రను కొత్తగా




చూపించనున్నట్లు అర్థమవుతోంది. పుష్పక విమానం రామాయణంలో ఎంతో కీలకం. గతంలో వచ్చిన చిత్రాల్లో ఇది సాధారణంగా కనిపించినా.. ఈ సినిమాలో మాత్రం భారీ తామరపువ్వు ఆకారంలో ప్రత్యేక డిజైన్‌తో చూపించారు. ఇక, లంకను జయించిన తర్వాత మూడు లోకాలపై ఆధిపత్యం సాధించాలని రావణుడు సంకల్పిస్తాడు. ఈ క్రమంలో దేవేంద్రుడితో యుద్ధానికి సంబంధించిన సన్నివేశాల్లో ఐరావతాన్ని అద్భుతమైన విజువల్‌తో ఆవిష్కరించారు.